
15-03-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 175 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## మోడీకి పుతిన్ థ్యాంక్స్



**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 14:**

గత మూడు సంవత్సరాలకు పైగా ఉక్రెయిన్‌రష్యా యుద్ధం కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షులుగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఈ వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. త్వరలో కాల్పుల విరమణకు అంగీకరించనున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ కాల్పుల విరమణ చర్చలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. కీవ్ కాల్పుల విరమణ ప్రతిపాదనపై తొలిసారిగా బహిరంగ ప్రకటన చేసింది. ఉక్రెయిన్‌రష్యా వివాదాన్ని పరిష్కరించడానికి చేసిన కృషికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా వంటి ప్రపంచ నాయకులకు రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు.) బెలారసియన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోతో జరిగిన సంయుక్త సమావేశంలో వ్లాదిమిర్ పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రుత్వాలను అంతం చేసే ప్రతిపాదనలతో రష్యా అంగీకరిస్తుందని, అయితే ఈ విరమణ దీర్ఘకాలిక శాంతికి దారితీస్తుందని, సంక్షోభానికి మూల

...మిగతాది 2 లో

తెలంగాణలో రాజకీయ పరిణామాలు ఆసక్తిని రేపుతున్నాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి వేదికగా పెద్ద ఎత్తున రాజకీయ చర్చలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా షాక్ ఇచ్చే అవకాశం ఉంది అనే వార్తలు ఎప్పటి నుంచో వస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటుగా కేంద్ర మంత్రులతో రేవంత్ రెడ్డి ఎక్కువగా సహవాసం చేస్తూ ఉంటారు. ఆయన ఎప్పుడు ఢిల్లీ వెళ్ళినా సరే కేంద్ర మంత్రులను కలవకుండా వచ్చిన పరిస్థితి లేదు.



# రేవంత్ పార్టీ మారతారా..?

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14:**

ఏఐసిసి పెద్దలకంటే బీజేపీ నేతలకే రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారు అనే ప్రచారం కూడా జరిగింది.ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి కలిసి సందర్భంగా బయటికి వచ్చిన ఫోటోలు, కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసాయి. గత పదేళ్ళలో ఏ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గాని ఇతర ప్రతిపక్షాల ముఖ్యమంత్రులు గాని.. ఈ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో నవ్వుతూ మాట్లాడిన సందర్భాలు చాలా తక్కువ. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు అపాయింట్మెంట్ ఇచ్చే వారు కాదు. దీనిపై చంద్రబాబు నాయుడు బహిరంగంగా ఎన్నోసార్లు విమర్శలు చేసిన పరిస్థితి కూడా ఉంది. అలాంటిది రేవంత్ రెడ్డి పదేపదే వెళ్లి కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కలవడాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా సీరియస్ గానే తీసుకుంటున్నారు. ఇక రాష్ట్రంలో కూడా రేవంత్ రెడ్డికి పరిస్థితులు అనుకూలంగా కనపడలేదు. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వ పనితీరుపై బహిరంగంగానే వ్యాఖ్యలు చేయడం.. ఈ మధ్యకాలంలో సంచలనం అవుతుంది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి బిజెపి నేతలతో స్నేహం చేయడం సంచలనంగా మారింది. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పే అవకాశాలు ఉండవచ్చు అనే ప్రచారం కూడా గట్టిగానే జరుగుతుంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా రేవంత్ రెడ్డిని కాస్త దూరం పెడుతుంది అనే వార్తలు వచ్చాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం సంచలనమైంది. అయితే ప్రస్తుత పరిస్థితులను రేవంత్ రెడ్డికి అసలు సీరియస్ గా తీసుకుని విసిగిపోయినట్లు

...మిగతాది 2 లో

## చిరంజీవికి మరో అవార్డు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14:**



ప్రముఖ నటుడు చిరంజీవికి మరో గౌరవం దక్కింది. యూకే ప్రభుత్వం ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. సినీ రంగంలో 4 దశాబ్దాలుగా ఆయన అందిస్తోన్న విశేష సేవలను యూకే పార్లమెంట్ గుర్తించింది. ఆయనకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించాలని నిర్ణయించింది. ఆ దేశ పార్లమెంట్‌లో ఈ నెల 19న చిరంజీవికి అవార్డు అందజేయనుంది. ఈ క్రమంలో ఆయన అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. పలువురు సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి.. ఈ పేరు వింటనే ప్రతీ తెలుగు సినీ అభిమాని గుండె పులకరిస్తుంది. 40 ఏళ్లుగా సినీ కళామతల్లి సేవలో నిమగ్నమవుతూ.. అటు ఇండస్ట్రీలోనూ ఇటు సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేసి అరుదైన పురస్కారాలు, మరెన్నో సత్కారాలతో తనకంటూ సినీ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. యువ నటులకు ఆయన ఓ రోల్ మోడల్. అభిమానులకు చిరంజీవి ఓ గాడ్. ఆరు పదుల వయసులోనూ తనదైన డ్యాన్స్, నటనతో ఇప్పటి యంగ్ హీరోలకు ధీటుగా పోటీ ఇస్తున్నారు. 1979లో విడుదలైన 'పునాదిరాళ్లు' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మెగాస్టార్ చిరంజీవి

...మిగతాది 2 లో

## సునీతా విలియమ్స్ ప్రయాణానికి మళ్లీ బ్రేక్



**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 14:**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అనేక నెలల పాటు చిక్కుకుపోయి, ఇంకొన్ని రోజుల్లో భూమికి తిరిగి రావాల్సిన వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లకు మరో షాక్! వారిని భూమికి తిసుకొచ్చేందుకు బయలుదేరాల్సిన స్పేస్‌ఎక్స్ మిషన్.. చివరి నిమిషంలో ఆగిపోయింది. రాకెట్ లాంచ్ప్యాడ్లో చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో బుధవారం క్రూ10 ప్రయోగాన్ని వాయిదా వేసింది స్పేస్‌ఎక్స్.బోయింగ్కు చెందిన స్టార్లైనర్లో ప్రయాణించిన తర్వాత వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లు తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్లాన్ ప్రకారం.. అనుభవజ్ఞులైన అయిన వ్యోమగాములు కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఐఎస్ఎస్లో ఉండాలి. కానీ ఇప్పుడు 9 నెలలు దాటేసింది. వారిని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన బోయింగ్కు చెందిన స్టార్లైనర్ క్యాప్సూల్ గత ఏడాదే భూమికి తిరిగి వచ్చింది.ఇద్దరు అమెరికా వ్యోమగాములు,

...మిగతాది 2 లో



## తెలంగాణ నేతలకు ఇదేనా గౌరవం

**జయభేరి, తిరుమల, మార్చి 14:**

తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమలలో సమస్యలు తప్పడం లేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు పరిస్థితి తయారైంది. తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను తిరుమలలో పట్టించుకోవడం లేదు అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. తిరుమలలో శ్రీవారిని దర్శనం చేసుకున్న అనంతరం రఘునందన్ రావు పలు విషయాలపై మీడియాతో...

...మిగతాది 2 లో

## సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ

- మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్

**జయభేరి, మంగళగిరి:**



యుగయుగాల దేవుడు మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరఫున నారా లోకేష్‌దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహాసంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు.

## ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

2

ZERO CHITS
We give chits with out guarantee
We give Pvt chits 5 Lakhs to 50 Lacks (cheques and promissory note) / Govt Employees/ Pvt employees/ business people's/ Own house in Hyderabad
హైదరాబాద్ నగరంలో సొంత ఇల్లు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వ్యాపార వ్యక్తుల వారికి (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షలు / 10 లక్షలు / 25 లక్షలు / 50 లక్షలు చిట్స్ ఇవ్వ బడును
9848962799

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేవంత్ పార్టీ మారతారా..?

సమాచారం. సీనియర్ నేతలు ఎన్నికల ముందు కాస్త సహకరించినా.. ఎన్నికల తర్వాత మంత్రి పదవులు తీసుకుని కూడా, తనకు సహకరించడం లేదు అనే కోపంలో రేవంత్ రెడ్డి ఉన్నారుఅందుకే ఆయన కాంగ్రెస్ పార్టీ కంటే బిజెపితోనే ఎక్కువగా స్నేహం చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. బిజెపి నేతలతో కూడా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మంచి పరిచయాలు ఉన్నాయి. దీనితో ఆయన కచ్చితంగా కమలం పార్టీలో జాయిన్ అయ్యే అవకాశాలు ఉండవచ్చు అనే వార్తలు వస్తున్నాయి. మరో వైపు తెలంగాణలో సీఎం మార్పు లేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ హైకమాండ్‌తో ఏదైనా సాధించుకునే సత్తా తనకు ఉందన్నారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ ప్రచారంలో వాస్తవం లేదని సీఎం రేవంత్ కొట్టిపారేశారు. ప్రభుత్వం, పార్టీపై తనకు పూర్తిపట్టు ఉందని చెప్పుకొచ్చారు. గాంధీ ఫ్యామిలీకి రేవంత్ రెడ్డి మధ్య చాలా గ్యాప్ పెరిగిందంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గాంధీ ఫ్యామిలీతో దూరం పెరగడం వల్లే ఆయనకు అధిష్టానం కనీసం అపాయిట్మెంట్ ఇవ్వడం లేదని వార్తలు వచ్చాయి. సీఎం రేవంత్ ఈ వార్తలను తీవ్రంగా ఖండించారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. అధిష్టానాన్ని కలిసినట్టుగా ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. నేను ఎవరో తెలియకుండానే పార్టీ పీసీసీ చీఫ్, సీఎంను చేశారా? అంటూ సూటిగా సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ నేతలు అడ్డం పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీకి ఉందని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కావాలని సీఎం రేవంత్ కోరారు.

## మోడీకి పుతిన్ థ్యాంక్స్

కారణాల తొలగిస్తుందనే ఆశతో ముందుకు సాగుతుందని" పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత గురించి మీ అభిప్రాయాన్ని అడిగినప్పుడు, పుతిన్ స్పందించారు. "ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత విషయానికొస్తే, ఉక్రెయిన్ ఒప్పందంపై ఇంత శ్రద్ధ చూపినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మనందరికీ మన దేశీయ వ్యవహారాలను చూసుకోవడానికి తగినంత సమయం ఉంది, కానీ అనేక దేశాల నాయకులు ఈ సమస్యను పరిష్కరిస్తున్నారు. చైనా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి మోదీ, బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సహా అనేక మంది తమ సమయాన్ని దీనికి కేటాయిస్తున్నారు. ఈ ప్రయత్నం ఒక గొప్ప లక్ష్యాన్ని సాధించడమే.. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాము.'' అని పుతిన్ పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో జరిగిన కాల్పుల విరమణ చర్చలపై పుతిన్ స్పందించారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అంగీకరించడానికి సిద్ధంగా ఉండటం అమెరికా ఒత్తిడి వల్లే జరిగిందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ఒప్పందం ట్రంప్ ఎన్నికల వాగ్దానాలలో ఒకటి.

## చిరంజీవికి మరో అవార్డు

కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. అన్నింటినీ తట్టుకుని నిలబడి వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. తన డ్యాన్స్, నటనతో యూత్‌ను ఆకట్టుకున్నారు. ఎన్నో గుర్తుండిపోయే చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేశారు.

**మెగాస్టార్ కెరీర్‌లో ఎన్నో అవార్డులు**

సినీ రంగంలో చేసిన విశేష సేవలకు మెగాస్టార్ చిరంజీవి ఎన్నో విశేషమైన, ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. 9 ఫిలింఫేర్, 3 నంది అవార్డులు వరించాయి. వీటితో పాటే కేంద్ర ప్రభుత్వం 2006లో పద్మభూషణ్, 2024లో పద్మవిభూషణ్ అవార్డులను అందించి గౌరవించింది. ఇటీవలే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోనూ ఆయనకు చోటు దక్కింది. 156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో అలరించినందుకు ఈ రికార్డు దక్కింది. ఇటు నటుడిగానే కాకుండా అటు సేవా కార్యక్రమాల్లోనూ చిరంజీవి తనదైన ముద్ర వేశారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ నిర్వహించడం సహా ఎన్నో సామాజిక కార్యక్రమాలతో రియల్ హీరోగా మారారు. ఇండస్ట్రీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ వారికి సాయం చేస్తుంటారు. ఆయన చేసిన సాయాన్ని చెప్పుకోకపోయినా ఆయన నుంచి సాయం పొందిన వారు ఈ విషయాలను పలు ఇంటర్వ్యూల్లో షేర్ చేసుకుంటూ మెగాస్టార్‌ను దేవుడితో పోలుస్తుంటారు. అభిమానులకు సైతం చిరంజీవి అండగా నిలుస్తుంటారు. ఆయన తరఫున ఫ్యాన్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు. ఆపదలో ఉన్న వారికి సాయం అందిస్తూ ఆయనపై తమ అభిమానాన్ని చాటుకుంటుంటారు.

**మెగాస్టార్ లేటెస్ట్ ప్రాజెక్ట్స్ ఇవే..**

ఇక సినిమాల విషయానికొస్తే మెగాస్టార్ ప్రస్తుతం వశిష్ట మల్లిడి డైరెక్షన్‌లో 'విశ్వంభర'లో నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆయన సరసన త్రిష, ఆషికా రంగనాథ్ నటిస్తున్నారు. యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ మూవీ నిర్మిస్తుండగా.. వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే, దసరా ఫేం 'శ్రీకాంత్ ఓదెల' డైరెక్షన్‌లో ఓ కొత్త ప్రాజెక్టుకు ఓకే చెప్పారు.

## సునీతా విలియమ్స్.. మళ్లీ బ్రేక్

జపాన్, రష్యాకు చెందిన ఒక్కొక్క వ్యోమగాములతో కూడిన నలుగురు సభ్యుల బృందంతో కేప్ కెనవెరాల్లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్‌ఎక్స్ క్రూ 10 రాకెట్ని స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 7.48 గంటలకు ప్రయోగించాల్సి ఉంది. కానీ.. కౌంట్‌డౌన్ సమయంలో రాకెట్ లాంచ్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. హైడ్రాలిక్ సిస్టమ్లో సమస్యలు ఇందుకు కారణం. ఈ రాకెట్ లాంచ్ మళ్లీ ఎప్పుడు ఉంటుందో స్పేస్‌ఎక్స్ ప్రకటించలేదు! స్పేస్లో చిక్కుకుపోయిన వ్యోమగాములను త్వరగా తీసుకురావాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ విజ్ఞప్తి చేయడంతో.. ఈ రాకెట్ లాంచ్ని రెండు వారాల ముందుకు తీసుకొచ్చింది నాసా. తొలుత మార్చ్ 26న క్రూ 10 ప్రయోగాన్ని నాసా షెడ్యూల్ చేసింది. కానీ రెడీగా ఉన్న స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ని స్వాప్ చేయడం ద్వారా మిషన్ను వేగవంతం చేసింది. కొత్త సిబ్బంది ఐఎస్ఎస్కి చేరుకున్న తర్వాత, విల్మోర్ విలియమ్స్, నాసా వ్యోమగామి నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్.. ఇప్పటికే సెప్టెంబర్ నుంచి ఐఎస్ఎస్లో ఉన్న (క్రూ 9 మిషన్) క్యాప్సూల్ ఉపయోగించి భూమికి తిరిగి వస్తారు. బోయింగ్ స్టార్లైనర్ని పరీక్షించిన తొలి వ్యోమగాములుగా విల్మోర్, విలియమ్స్ జూన్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. అయితే, ప్రొపల్షన్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల వారు స్పేస్క్రాఫ్ట్లో తిరిగి రావడం చాలా ప్రమాదకరంగా మారింది. అందుకే ఐఎస్ఎస్లో ఉండిపోయారు. దీనికి బదులుగా స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్లో వారిని భూమి మీదకు రప్పించాలని నాసా నిర్ణయించింది. స్టార్లైనర్ అభివృద్ధి 2019 నుంచి నిరంతర సాంకేతిక సమస్యలు, బడ్జెట్ పెరుగుదలను ఎదుర్కొంది. ఇది ప్రోగ్రామ్ని గణనీయంగా ఆలస్యం చేసింది. దీనికి విరుద్ధంగా, కనీసం 4 బిలియన్ డాలర్ల విలువైన నాసా ఒప్పందం కింద అభివృద్ధి చేసిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ చాలా సంవత్సరాలుగా పనిచేస్తోంది. ప్రస్తుతం ఐఎస్ఎస్కి సిబ్బందిని పంపించేందుకు ఉపయోగంలో ఉన్న ఏకైక యూఎస్ వ్యోమనౌకగా ఈ స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్. చాలా నెలల తర్వాత భూమి మీదకు తిరిగి వస్తుండటంతో సునీతా విలియమ్స్ చాలా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఇప్పుడు మిషన్ వాయిదా పడింది!

## తెలంగాణ నేతలకు ఇదేనా గౌరవం

మాట్లాడారు. తెలంగాణ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సులను తిరుమలలో తీసుకుంటామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఇది అమలవుతుందని ఏపీ ప్రభుత్వం, టీటీడీ సైతం తెలిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలతో వచ్చే వారికి అనుమతి ఇచ్చేవారు. కానీ రాష్ట్ర విభజన నుంచి తిరుమలలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తిరుమలలో కేవలం ఏపీ ప్రజాప్రతినిధుల సిఫార్సులను మాత్రమే టీటీడీ పరిగణనలోకి తీసుకుంటుంది. తెలంగాణ ప్రజా ప్రతినిధులు ఇచ్చే సిఫార్సులను ఆమోదిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సైతం చెప్పారు. లేఖలు ఇవ్వండి, అకామడేషన్ ఇస్తామంటారు. లేఖలు సిఫార్సు చేస్తే పరిగణనలోకి తీసుకోవడం లేదు. మార్చి నెల సగం పూర్తయింది. ఇంకా తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలతో వచ్చే వారికి ఎలాంటి అనుమతి, సదుపాయాలు కల్పించడం లేదు. ఇది నిజంగా చాలా బాధాకరం. ఉమ్మడి ఏపీలో 294 మంది సిఫార్సు లేఖలు ఆమోదించిన టీటీడీ.. ఇప్పుడు కేవలం ఏపీ నేతల లేఖల్ని మాత్రమే అనుమతిస్తున్నారు. దీనిపై టీటీడీ మరోసారి ఆలోచన చేయాలి' అని ఎంపీ రఘునందన్ రావు కోరారు.

# ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లా దేశ్ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా... ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు.



ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది. దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్బంధంలోకి తీసుకుంటున్నారు. జనవరి మొదటి వారంలో ఢిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు... వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు

**ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.**

సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లింలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా ఢిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.

ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు.

ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్బంధ కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది. దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయులకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

# 7 నెలల కనిష్ట స్థాయికి రిటైల్ ఇన్‌ఫ్లేషన్



✍ జయభేరి, ముంబై మార్చి 14:

హోలీ, ఉగాది, రంజాన్ పండుగల సమయంలో దేశ ప్రజలకు పెద్ద శుభవార్త. గత నెల (2025 ఫిబ్రవరి) లో, భారతదేశ రిటైల్ ఇన్‌ఫ్లేషన్ రేటు 7 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా లెక్కించే చిల్లర ద్రవ్యోల్బణం రేటు ఫిబ్రవరిలో 3.61 శాతంగా నమోదైంది. ఇది జనవరి కంటే 0.65 శాతం తక్కువ. గత ఏడాది జులైలో నమోదైన 3.54 శాతం తర్వాత, ఈ ఏడాది ఫిబ్రవరిలో నమోదైన సంఖ్యే అత్యల్పం. దేశంలో ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ట స్థాయికి దిగి రావడానికి ప్రధాన కారణం ఆహార ధరలు తగ్గడం. నెల క్రితం, 2025 జనవరిలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ 4.26 శాతంగా ఉండగా; ఏడాది క్రితం, 2024 ఫిబ్రవరిలో ఇది 5.09 శాతంగా ఉంది.

**ఆహార ద్రవ్యోల్బణం తగ్గుదల**

2025 ఫిబ్రవరిలో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 3.75 శాతానికి తగ్గింది. ఈ ఏడాది జనవరిలోని 5.53 శాతంతో పోలిస్తే ఇప్పుడు ఏకంగా 222 బేసిస్ పాయింట్లు తగ్గడం విశేషం. 2023 మే నెల తర్వాత, మళ్లీ 2025 ఫిబ్రవరిలో ఇది అత్యల్ప స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరిలో కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు, పప్పుధాన్యాలు, పాలు, పాల ఉత్పత్తుల ధరలు తగ్గడం ఈ తగ్గుదలలో ముఖ్యమైన పాత్ర పోషించింది. 2024 ఫిబ్రవరితో పోలిస్తే 2025 ఫిబ్రవరిలో అత్యధికంగా తగ్గిన ఆహార ఉత్పత్తులు అల్లం (35.81%), జీలకర్ర (28.77%), టమోటా (28.51%), కాలీఫ్లవర్ (21.19%), వెల్లుల్లి (20.32%). గత ఏడాదితో పోలిస్తే, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంధన ధరల్లోనూ ఉపశమనం లభించింది, ఇంటి బడ్జెట్లపై ఒత్తిడి తగ్గింది. ఇంధన ద్రవ్యోల్బణం రేటు 1.33 శాతం తగ్గింది. 2024 ఫిబ్రవరితో పోలిస్తే 2025 ఫిబ్రవరిలో కొన్ని ధరలు పెరిగాయి. అవి కొబ్బరి నూనె (+54.48%), కొబ్బరి (+41.61%), ఉల్లిపాయలు (+30.42%), పసిడి (35.56%), వెండి (+30.89%).

**ప్రాంతాల వారీగా ద్రవ్యోల్బణం గణాంకాలు**

పట్టణ ప్రాంత ద్రవ్యోల్బణం ఫిబ్రవరిలో 3.32 శాతానికి దిగి వచ్చింది, ఇది జనవరిలో 3.87 శాతంగా ఉంది.

ఫిబ్రవరిలో, గ్రామీణ ప్రాంత ద్రవ్యోల్బణం 3.79 శాతానికి పరిమితమైంది, జనవరిలో ఇది 4.59 శాతంగా నమోదైంది.

రాష్ట్రాల వారీగా చూస్తే ఫిబ్రవరిలో, కేరళలో అత్యధికంగా 7.31 శాతంగా ఉంటే, తెలంగాణలో అత్యల్పంగా 1.31 శాతంగా నమోదైంది.

ఆర్‌బీఐకి కూడా ఇది శుభవార్తే

రిటైల్ ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతూ ఆర్‌బీఐ లక్ష్యమైన 4 శాతం కంటే తక్కువగా నమోదు కావడం ఉండటంతో కేంద్ర బ్యాంక్‌పై ఒత్తిడి తగ్గినట్లైంది. ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించడానికి & ఉపాధిని పెంచడానికి వడ్డీ రేట్లను మరింత తగ్గించే నిర్ణయం తీసుకోవడానికి RBIకి స్వేచ్ఛ దొరికింది. గత నెలలో జరిగిన ద్రవ్య విధాన సమీక్షలో, ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పాలసీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. దీంతో, రెపో రేటు 6.25 శాతానికి దిగి వచ్చింది. ద్రవ్యోల్బణాన్ని గమనిస్తూనే వృద్ధికి మద్దతు ఇచ్చే 'తటస్థ వైఖరి'ని కొనసాగించాలని ఆ భేటీలో MPC నిర్ణయించింది. దీని అర్థం ద్రవ్యోల్బణం రేటు మరింత తగ్గితే, పాలసీ రేట్లను ఆర్‌బీఐ మరింత తగ్గించగలదు, ఇది ఆర్థిక వ్యవస్థలో వేగం పెంచుతుంది.

ద్రవ్యోల్బణం రేటు తగ్గడం సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించడమే కాకుండా, పెట్టుబడి & వినియోగదారుల వ్యయం పెరగడానికి కూడా దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతం.

# గ్రూప్ 3 ఫలితాలు విడుదల

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 14:

తెలంగాణలో 1,365 గ్రూప్3 సర్వీసుల పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ మార్చి 14న ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థుల జనరల్ ర్యాంకు జాబితాను అందుబాటులో ఉంచింది.

ఈ ఫలితాల ఆధారంగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. గ్రూప్3 ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా 5.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి నవంబరు 17, 18 తేదీల్లో రాతపరీక్షలు నిర్వహించారు. మొదటిరోజైన నవంబరు 17న రెండు సెషన్లలో.. అంటే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్‌లో పేపర్1 (జనరల్ స్టడీస్ & జనరల్ ఎబిలిటీస్), మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండో సెషన్‌లో పేపర్2 (హిస్టరీ, పాలిటీ & సొసైటీ) పరీక్ష నిర్వహిస్తారు. ఇక నవంబరు 18న ఉదయం సెషన్‌లో పేపర్3 (ఎకానమీ & డెవలప్‌మెంట్) పరీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1401 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 50.24 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్1, గ్రూప్2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్ తాజాగా గ్రూప్3 ఫలితాలను ప్రకటించింది.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసంబ్లీ సాక్షిగా ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్
- జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్.
- కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది.
- అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం.
- జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా.
- దేవరకొండలో కాంగ్రెస్ నిరంకుశ విధానాలపై మండిపడ్డ బీఆర్ఎస్ శ్రేణులు, రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం.



**జయభేరి, దేవరకొండ :**

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు నిన్న జరిగిన అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారి సస్పెండ్ జారీ చేసిన తప్పును తీవ్రంగా ఖండిస్తూ దేవరకొండ పట్టణంలో ధర్నా నిర్వహించి, అనంతరం సిఎం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని అన్నారు.ప్రజా పాలన పేరుతో... చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఖండించాలని అన్నారు. రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం.జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అని అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే అని అన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని అయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం.జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా అని అన్నారు.జగదీష్ రెడ్డి గారు ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు అలా మీరు భావిస్తే రికార్డుల ను చూపించాలని,సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్పు చేయకపోయినా సభలో క్షమాపణ చెప్తామని కూడా చెప్పాము. పథకం ప్రకారం ముందే అనుకొని బీఆర్ఎస్ సభ్యుని సస్పెండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు.స్పీకర్ పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా ఏక వచనం వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గం. రాహుల్ గాంధీ మీరు చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ ఇదేనా.,ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే.,ప్రశ్నించే వారిని పగబట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నది. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో మంత్రి శ్రీధర్ బాబు యాక్షన్ నడుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్ నాయక్, కేతావత్ రవీందర్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి, హరితసేన దేవరకొండ మండల,పట్టణ అధ్యక్షులు మైనంపల్లి ప్రవీణ్, Sk.జామిర్ బాబా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా, గండురి లక్ష్మణ్, బాబా, పులిజాల జానీ, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ, గుండాల వెంకట్, వాడిత్య గణేష్, రమావత్ గోపి, శ్రీను, జాఫర్, శోభన్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎంఆర్ ఆధ్వర్యంలో నీలం మధు జన్మదిన వేడుకలు

**జయభేరి, ములుగు, మర్చి 14 :**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెదక్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ జన్మదిన పునస్కరించుకొని గజ్వేల్ నియోజకవర్గ ఎన్ఎంఆర్ ఆధ్వర్యంలో ములుగు మండలం దాసర్లపల్లి గ్రామంలో వృద్ధాశ్రమం లో మరియు లెప్రసీ పేషెంట్స్ కి మధ్యాహ్న భోజనం, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్ యువసేన నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. మనసున మహానేత జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎన్ఎంఆర్ యువసేన నాయకులు కాశబోయిన శేఖర్ ముదిరాజ్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, ములుగు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగిని రవి ముదిరాజ్, ఒంటిమామిడి మార్కెట్ కమిటీ ఎక్స్ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్, ఎన్ఎమ్ఆర్ యువసేన రామకృష్ణ ముదిరాజ్, చందు ముదిరాజ్, నాయకులు మధు ముదిరాజ్, కాశపోయిన నవీన్, రాజు యాదవ్, బాబు యాదవ్, గణేష్ యాదవ్, అంజి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ హోలీ సమ్మేళనం

**జయభేరి, జగిత్యాల:**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ &తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ మరియు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హోలీ సమ్మేళనము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవో పి.మధుసూదన్ లను కలిసి వారికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం ఆవరణలో హోలీ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హోలీ పండుగ అని అన్నారు.సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు,హోదా ల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎండి.యాకూబ్,సీనియర్ సిటీజేన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ నాయకులు దేవేందర్ రావు, నారాయణ, కండ్లే గంగాధర్, దుబ్బేశం, పబ్బా శివానందం, రాజ్ మోహన్, లక్ష్మీనారాయణ, ఒజ్జల బుచ్చిరెడ్డి, సౌడాల కమలాకర్, వెల్ముల ప్రభాకర్ రావు, స్వామి,దేవా రెడ్డి, ఎండి.యాకూబ్, కస్తూరి శ్రీమంజరి, విజయలక్ష్మి, జలజ, బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకునే పండుగనే హోలీ

- గజ్వేల్ లో.. ఘనంగా హోలీ సంబరాలు
- పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, మర్చి 14 :**



గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్లో ఆయన హోలీ సంబరాలు ప్రారంభించగా, పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నట్లు స్పష్టం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుండగా, గజ్వేల్ ప్రజలు, కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హోలీ పండగ గజ్వేల్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరు సత్యనారాయణ, నక్క రేగొండ గౌడ్, రామచంద్ర చారి, నాయకులు జహీర్, రమేష్గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, నేత నాగరాజు, సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చిన్నారులు మహిళలు అసోసియేషన్ సభ్యులు రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు NVT మాట్లాడుతూ హోలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని, కులమతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా చేసుకునే గొప్ప పండుగని, ఈ పండుగ వసంత రుతుకి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుందని, పూర్వం హిరణ్య కశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు అతడు తన కుమారుడైన ప్రహ్లాదుడిని విష్ణువుని పూజించకుండా అడ్డుకోవాలని చూశాడు. చెల్లెలు కూలికకు అగ్ని కూడా ఏమి చేయలేని వరం ఉంది.
దాంతో హిరణ్యకశిపుడు హోలికను ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకొని మంటల్లో కూర్చోమని చెప్పాడు కానీ వీధి వక్రరించింది.హోలిక మంటల్లో కాలిపోయింది. ప్రహ్లాదుడిని విష్ణువు కాపాడాడు ఈ సంఘటనే చెడుపై మంచి గెలిచినందుకు గుర్తుగా హోలీ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి అన్నారు అనంతరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలి

- హాస్టల్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సామాగ్రిని పంపిణీ చేసిన రుగడ లక్ష్మి

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం వాడచీపురుపల్లి,మెట్టపాలెంగ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్లో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న 43 విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్స్, పరీక్ష అట్టలు తదితర సామాగ్రిని ఎన్టీపీసి సింహాద్రి లో సబ్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తూన్న రుగడ లక్ష్మి తన సొంత నిధులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ విద్యార్థు లందరూ పరీక్షలకు శ్రద్ధగా చదివి, ఒత్తిడికి గురికాకుండా పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించాలని కోరుకున్నారు. నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనం లోనే శాశ్వతంగా నిలిచిపోతావు అనే డాక్టర్ భీర్ అంబేద్కర్ గారి నినాదంను పట్టుకుని ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అని ఆవిడ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## చెంగిచెర్ల కృష్ణ నగర్ కాలనీలో ఘనంగా హోలీ సంబరాలు

- పిల్లలు పెద్దలతో కలిసి రంగులతో సంబరాలు

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల కృష్ణ నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలతోపాటు కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కొండ కింది సురేందర్ రెడ్డి, విద్యాశంకర్, నరసింహ చారి, నరసింహ, లింగారెడ్డి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు



**జయభేరి, గజ్వేల్, మర్చి 14 :**

గజ్వేల్ లో నియోజకవర్గం ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి ముద్దుబిడ్డ ప్రజాసేవకులు ప్రముఖ నాయకులు ఇకముందు మరెన్నో జన్మదినోత్సవాలు నిర్వహించుకోవాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నామని నీలం మధు ముదిరాజ్ కు ప్రభుత్వంలో ఉన్నత మైన పదవిని ఇస్తూ గౌరవం ఇవ్వాలని కోరుకుంటున్నాం అన్నారు. మహిళా దినోత్సవం సందర్బంగా రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు అందుకున్న కొన్నే జయమ్మ ముదిరాజ్ ను ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముదిరాజ్ నాయకులుఉమ్మడి మెదక్ జిల్లా ప్రదానకార్యదర్శి తలారి బిక్షపతి,గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్,వర్గల్ అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు, జగదేవపూర్ అధ్యక్షుడు రాగుల రాజు , మహిళ అధ్యక్షులు కొన్నే జయమ్మ, యువజన అధ్యక్షులు హేమ సురేష్, సీనియర్ నాయకులు ఆగ్రారం వెంకటయ్య, ఈమంపూర్ వెంకటయ్య,మర్కుక్ అధ్యక్షుడు లింగ సత్యనారాయణ, వంటిమామిడి మాజీ ఏఎంసి డైరెక్టర్ నిమ్మకాయల గణేష్, శేఖర్,నవీన్,నర్సింలు, వర్ధరాజపూర్ మధు, నెంటూర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యునిస్టు పార్టీలో చేరిన కానుగుల రమనకర్



**జయభేరి, గజ్వేల్, మర్చి 14 :**

హుస్నాబాద్ మండల కేంద్రంలో భారత కమ్యునిస్టు పార్టీ (cpi) జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్వర్యంలో బిఎస్పి నాయకులు కానుగుల రమనకర్ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతనతరం కానుగుల రమనకార్ మాట్లాడుతూ పార్టీ నియమాలకు నిబంధానవాలికి అనుకూలంగా కార్మికకర్శక రైతుకూలీ పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వణేష, కిష్టాపురం లక్ష్మణ్,గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ తదితరులు ఉన్నారు.

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

- కుమారుడు రిషాన్ కు అన్నప్రాసన



**జయభేరి, వర్గల్, మర్చి 14 :**

సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తన కుమారుడు రిశాన్ కు అన్నప్రాసన చేయించగా, వేద పండితులు గరీమ అగర్వాల్, పల్లవ్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.



## మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంట హోలీ సంబరాలు

**జయభేరి, గజ్వేల్, మర్చి 14 :**

డ్యాన్స్, స్పీచ్లలతో అలరించే మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ బోయిన్పల్లిలోని తన నివాసం వద్ద మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో కలిసి వేడుకల్లో సందడి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి రంగులు పూస్తూ, కాసేపు మనుమరాళ్లను తన భుజాలపై మోసుకొని మాజీ మంత్రి డ్యాన్స్ చేశారు. ఇలా సరదాగా నృత్యం చేసి, డప్పు కొడుతూ స్థానికులు, పిల్లలను ఆయన ఉత్సాహపరిచారు. మల్లారెడ్డి హోలీ సంబరాల తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.ఈ కార్యక్రమంలో టింకు గౌడ్, బిఆర్ఎస్ నాయకు లు నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

■ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బి ఆర్ఎస్ శ్రేణులు



**జయభేరి, గజ్వేల్, మర్చి 14 :**

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమాజమని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత చూపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకుల్లో చలనం లేదన్నారు. రైతుల పక్షాన మాట్లాడితే అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్ మాట్లాడుతూ రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో చర్చిస్తే సస్పెండ్ చేయడం హేయమైన చర్య అన్నారు . రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటామని ఇప్పుడు చేతులెత్తేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి రైతుల పక్షాన నిలబడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, మరికంటి కనకయ్య, మామిడి శ్రీధర్, కొల్గూరు ఎంపిటిసి గౌడుగు జ్యోతి స్వామి, నాయకులు మాజీ సర్పంచ్ బయ్యారం శ్రీనివాస్ రెడ్డి, కటిక శీను, దయానంద రెడ్డి, కరీం, బీరయ్యలతీఫ్, గజ్వేల్ మాజిక్ ఆఫ్షన్ అహ్మద్, తదితరులున్నారు.

## హోలీ పండగ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కళ్యాణ మండపం ఆవరణలో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ పండుగ వేడుకలు రంగులు చల్లుకుంటూ మన నిజ జీవితంలో కూడా రంగుల వలె ఆనందంగా ఉండాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవతను పూజించినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు చీదల వెంకటేశ్వర్లు, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, నీల సంజీవ్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, కోశాధికారి ఇడుకుల పుల్లయ్య, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి, కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ, కోశాధికారి శీల చంద్రకళ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం పూర్తి సామర్థ్యంతో నడిపించాలి




**జయభేరి, పరవాడ:**

విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం పూర్తి సామర్థ్యంతో నడిపించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను ఎవర్ని తొలగించకూడదని యూనియన్ నాయకులను బెదిరింపులకు దిగడం ఉక్కు యాజమాన్యానికి తగదని ఉక్కు కార్మిక నాయకుడు అయోధ్య రాముకు ఇచ్చిన నోటీస్ వెంటనే ఉపసంహరించుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు యాజమాన్యం మొండి వైఖరి నశించాలని, ఆర్ఐఎన్ఎల్ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. నాయుడు, జి శ్రీనివాసరావు, ఎన్ గురునాధరావు, బి శ్రీను, కే నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




**జయభేరి, హైదరాబాద్, మార్చి 14:**

హైదరాబాద్లో మోసాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. అమాయకులే లక్ష్యంగా మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలంటూ బురిడీ కొట్టిస్తున్నారు. స్టాక్ మార్కెట్లు, బంగారం, ప్లాట్లపై పెట్టుబడి అంటూ అందిన కాడికి దోచేస్తున్నారు. లక్షలు, కోట్లు సేకరిస్తూ భారీ మొత్తంలో డబ్బులు చేతికొచ్చిన వెంటనే ఉడాయిస్తున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి మహానగరంలో మరొకటి చోటు చేసుకుంది.బై బ్యాక్ స్కీమ్ పేరిట వీ ఓన్ ఇన్ఫ్రా సంస్థ 12 కోట్లకు టోకరా పెట్టింది. వీ వోన్ ఇన్ఫ్రా గ్రూప్ను కూకట్పల్లి కేంద్రంగా ప్రారంభించిన సురేశ్, వెంకటేశ్, వంశీకృష్ణ.. అమాయకులను నట్టేట ముంచేశారు. ఓపెన్ ప్లాట్లు, బంగారంపై పెట్టుబడులు పెడితే బై బ్యాక్ పాలసీ కింద.. ప్రతి నెలా రిటర్న్స్ ఇస్తామని, అలాగే 25 నెలల్లో రెట్టింపు లాభాలు ఇస్తామని నమ్మబలికారు. ఏజెంట్లను నియమించుకుని 90 మంది నుంచి ఏకంగా 12 కోట్లు వసూలు చేశారు. అయితే 2 స్కీముల్లో పెట్టుబడి పెటిన వారంతా లాభాల కోసం ఎంత ఎదురు చూసినా నగదు మాత్రం చెల్లించలేదు నిర్వాహకులు. రోజులు, నెలలు గడుస్తున్నా డబ్బులు మాత్రం తిరిగి రావడం లేదు.సంస్థ కార్యాలయానికి వెళ్లినా పొంతన లేని సమాధానాలు ఎదురవుతున్నాయి. మోసపోయామని గ్రహించిన 25 మంది బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నగదు ఎలాగైనా తిరిగి ఇప్పించాలని కోరారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు వెంకటేశ్, వంశీకృష్ణను అరెస్టు చేయగా.. ప్రధాన నిందితుడు, కీలక సూత్రధారి సురేశ్ మాత్రం పరారీలో ఉన్నాడు. అతని కోసం తీవ్రంగా గాలిస్తున్నామని, బాధితులకు ఎలాగైనా న్యాయం చేస్తామని ఈవోడబ్ల్యూ పోలీసులు చెబుతున్నారు.ఇక ఇటీవల ఈబైక్స్ దందా స్కామ్ బయటపడిన సంగతి తెలిసిందే.. పైకి.. ప్రశాంతంగా కనిపించినా.. లోపల నడిచే దందా వేరే ఉంది. వేలు కట్టండి.. కోట్లు సంపాదించండని ఆశ పెట్టి.. ఫుల్లుగా క్యాష్ చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా విస్తరిస్తున్న ఈ స్కామ్ స్కీమ్.. వేలాది మంది నుంచి డబ్బులు వసూలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బైకులని ముందుపెట్టి.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాని జోరుగా నడిపిస్తున్నారు. ముందు మీరు 15 వేలు కట్టండి.. మరో ఇద్దరితో చెరో 15 వేలు కట్టించండి. మీకు పది వేలు కమీషన్ వస్తుందని చెబుతున్నారు. అలా.. ఈ బిజినెస్లో దిగి కోట్లు సంపాదించామని కూడా చెప్పుకునే వాళ్లున్నారు.ఇది.. ఇలా ఉంటుంది ఈ దందా. పేరుకే.. ఎలక్ట్రిక్ బైకుల బిజినెస్. తెర వెనుక దందా జరిగే దందా వేరే. బైక్ షోరూంలు పెట్టి.. అసలు బైకే కొనాల్సిన అవసరం లేదని వాళ్లే చెబుతారు. ఒకవేళ మీకు బైక్ కావాలంటే.. మిగతా డబ్బులు చెల్లించి బైక్ కూడా తీసుకోవచ్చు. లేదంటే.. వాళ్లిచ్చే ఐడీతో.. వ్యాపారంలోకి దిగొచ్చు.గతంలో.. ఈ తరహా మోసాలు, స్కీమ్లు, స్కామ్లు చాలానే జరిగాయి. కొన్ని వందల కోట్లు వసూలయ్యే దాకా బాగానే నడిపిస్తారు. ఓ స్టేజ్ దాటాక.. కింది లెవెల్లో లక్షల మంది ఉంటారు. అలా.. వారి కింద జాయిన్ అయ్యేందుకు ఎవరూ ఉండరు. ఆ టైమ్కి కంపెనీ పెట్టినోళ్లు జంప్ అయిపోతారు. ఆఖరికి వచ్చేసరికి.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి.. డబ్బులు రాక, జాయిన్ అయ్యేందుకు ఎవరూ లేక.. వేలాది మంది కోట్లాది రూపాయలు లాస్ అవుతారు. అప్పుడు.. కొత్తగా డబ్బులు కట్టి జాయిన్ అయినవాళ్లు.. ఎవరిని నిలదీస్తారు? కంపెనీనా? వాళ్లని ఆ స్కీమ్లో చేర్పించిన వారినా? ఇప్పటికిప్పుడు.. ADMS కంపెనీ బోర్డు తిప్పేస్తే పరిస్థితేంటి? లీగల్గానూ ఏమీ చేయలేని పరిస్థితి వస్తే దిక్కెవరు? నష్టపోయిన వాళ్లకు డబ్బును చెల్లించేదెవరు? మొదట్లో కోట్లు సంపాదించుకున్నామని చెప్పిన వాళ్లంతా.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి డబ్బులు తిరిగి ఇస్తారా? ఇలా.. అనేక ప్రశ్నలు, సందేహాలున్నాయి.

## కెమెరా ముందు పులి.. జైల్లో పిల్లి!



**జయభేరి, కడప, మార్చి 14:**

మీరు మారిపోయారు సార్'... ఒక సినిమాలో ఆయన డైలాగ్ ఎంత పాపులర్ అంటే? క్యారెక్టర్ మార్చుకున్న ప్రతి ఒక్కరి గురించి చెప్పే సమయంలో ఆ డైలాగ్ వాడుతున్నారు. బహుశా ఆయన కూడా ఊహించి ఉండరేమో... తన గురించి ఈ డైలాగు వాడే రోజు ఒకటి వస్తుందని! రెండు వారాల జైలు జీవితంలో ఆయనను చూసిన పోలీసులు, కోర్టులో ఆయన ప్రవర్తన గమనించిన జనాలు 'మీరు మారిపోయారు సార్' అంటున్నారు. 'వీధిలో పులి ఇంట్లో పిల్లి' అనే సామెత వినే ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో కెమెరా ముందు ఆయన విశ్వరూపం చూసిన జనాలు, ఇప్పుడు జైలులో ఆయన ప్రవర్తన తెలిసిన మనుషులు చెప్పే మాట ఒక్కటే... 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని. ప్రతి దానికి ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు మీరి ఆయన మాట్లాడిన సందర్భాలు తెలుగు ప్రజలకు ఇంకా గుర్తు. కెమెరా కనిపిస్తే చాలు... ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఏం మాట్లాడుతున్నాం? అనేది మరచి మహిళల గురించి తప్పుగా మాట్లాడిన రోజులు ఉన్నాయి.ఇప్పుడు ఆయన మెడకు మాటలు (తప్పులు) చాలా అంటే చాలా బలంగా చుట్టుకున్నాయి. మర్రిచెట్టు ఊడల్లా పెనవేసుకుపోయాయి. పీకేద్దాం అని ప్రయత్నించినా కుదరడం లేదు. కేసులు బలంగా ఉండటంతో జైలులో రెండు వారాలు గడపాల్సి వచ్చింది. దాంతో మనిషి బాగా కృంగిపోయాడని సమాచారం. కోర్టులో వెక్కి వెక్కి ఏడ్చినట్టు వార్తలు వచ్చాయి. కోర్టులో కంటే ముందు జైలులో ఏడ్చిన సందర్భాల్లో ఉన్నాయట. దాంతో 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని ఆయన గురించి 'ఆఫ్ ది రికార్డ్' గుసగుసలు వినబడుతున్నాయి.రచయితగా ఆయనకు వందల సినిమాలు రాసిన అనుభవం ఉంది. నటుడిగానూ చాలా సినిమాలు చేశారు. ఐదు పదుల జీవితాన్ని చూశారు. అదంతా ఏమైందో ఏమో... అధికారం ఎవరి శాశ్వతం కాదని గుర్తించలేకపోయారో ఏమో?ఒక పార్టీకి, ఒక నాయకుడికి మద్దతు పలకడం తప్పు కాదు. అది వ్యక్తిగతం. రాజకీయాలలో పార్టీలు మారడం, తమ తమ అభిమాన నాయకులను మార్చడం సహజం. హీరోలు విలన్లు ఎవరూ లేరు ఈ నాటకంలో అని చెప్పినట్టు పరిస్థితులకు తగ్గట్టు చాలా మంది మారుతూ ఉంటారు. ఏ గట్టున ఉన్నా సరే నోరు అదుపులో పెట్టుకోవడం ముఖ్యం కదా!'వడ్డించే వాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు' అనేది ఒక సామెత. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడినా చెల్లుతుంది. ఒక్కసారి అధికారం కోల్పోయిన తర్వాత చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని లాజిక్ మర్చిపోతే ఎలా!? అందుకు చక్కటి ఉదాహరణ తాజా అరెస్ట్ అనేది రాజకీయ వర్గాలలో సైతం చర్చకు వస్తోంది. జైలు జీవితం సినిమాలలో చూపించినట్లు ఉండదని ఆయనకు బాగా అర్థం అయ్యిందట. కానిస్టేబుల్ క్యారెక్టర్ చేయడం వేరు, జైలులో ఉన్నప్పుడు కానిస్టేబుల్స్ మన పట్ల ప్రవర్తించే విధానం వేరని తెలిసి వచ్చిందట. దాంతో వెక్కి వెక్కి ఏడ్చినట్లు, గుక్క పెట్టినట్లు తెలుస్తోంది. రెండు వారాల జైలు జీవితం ఆయనలో జ్ఞానోదయం కలిగించిందో లేదో గానీ... మెంటల్ కృష్ణ మెంటల్లీ వెరీ వీక్ అంటున్నారు దగ్గర్నుంచి చూసిన జనాలు. కెమెరా ముందు మాట్లాడడం వేరు, మనల్ని ప్రశ్నించే వ్యక్తులు లేనప్పుడు ఇష్టం వచ్చినట్లు చెప్పడం వేరు... కేసులతో కోర్టుల చెట్టు తిరగడం వేరు, పోలీసులతో పాటు న్యాయమూర్తులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వేరు. లాజిక్స్, లా పాయింట్స్ బయటకు తీసి ప్రశ్నలు అడుగుతుంటే బిక్క మొహం వేసే బదులు... ఆయనను చూసి కెమెరా ముందు రెచ్చిపోయే జనాలు ముందు జాగ్రత్త పడడం మంచిదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తం అవుతోంది. ఇంతకీ ఆయన నిజంగా మారిపోయారా? లేదంటే బెయిలు బయటకు రావడం కోసం తనలో ఉన్న నటుడిని బయటకు తీసి నిజమనేట్టు నమ్మించారా!? వెయిట్ అండ్ సీ.



## నాగబాబుకు సినిమాటోగ్రఫీ మంత్రి..?

**జయభేరి, విజయవాడ, మార్చి 14:**

జనసేన నేత నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నికవుతున్నారు. ఈరోజు సాయంత్రం అధికారిక ప్రకటన వెలువడనుంది. ఐదు స్థానాలకు ఐదుగురే నామినేషన్లు వేయడం, స్క్రూటినీలో అన్నీ నామినేషన్లు సక్రమంగా ఉండటంతో ఇక ఎన్నికల అధికారి ప్రకటించడమే తరువాయి. అయితే తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని ఇటు పవన్ కల్యాణ్, అటు చంద్రబాబు నాయుడు బహిరంగంగానే చెప్పారు.దీంతో ఎన్నికయిన తర్వాత ఈ నెలలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన వెంటనే నాగబాబును మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ అయి నాగబాబు అమాత్యుడిగా మారనున్నారు.ఇక నాగబాబుకు ఇచ్చే పోర్ట్ ఫోలియోపైనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం మంత్రి వర్గంలో ఒక స్థానం మాత్రమే ఖాళీగా ఉంది. ఆ స్థానం నాగబాబు కోసమే రిజర్వ్ చేశారని అందుకే జులైలో ఏర్పాటయిన మంత్రివర్గంలో ఒకటి ఖాళీగా ఉంచారని చెబుతున్నారు. తొలుత రాజ్యసభ అనుకున్నప్పటికీ దానికంటే మంత్రివర్గంలో ఉంటేనే జనసేనను మరింత బలోపేతం చేయవచ్చని పవన్ కల్యాణ్ భావించి ఈ మేరకు ఆయనను ఎగువ సభకు పంపడం కంటే రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించి ఈ విషయాన్ని చంద్రబాబుకు చెప్పడంతో ఆయన కూడా అందుకు అంగీకరించారు. అయితే నాగబాబుకు ఇప్పుడు ఏ మంత్రి పదవి ఇస్తారన్నది చర్చనీయాంశమైంది. నాగబాబుకు సినిమాటోగ్రఫీకి సంబంధించిన శాఖ ఇవ్వరన్నది గట్టిగా చెప్పొచ్చు. ఎందుకంటే తమ కుటుంబంలో టాలీవుడ్ లో ఎక్కువ మంది ఉండటం, వారు నటులుగా ఉండటంతో ఆ శాఖను తీసుకునేందుకు నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కూడా అంగీకరించరు. దీంతో క్రీడలు, యువజన సర్వీసుల శాఖను నాగబాబుకు కేటయిస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. ప్రస్తుతం ఈ శాఖను రాజంపేటకు చెందిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చూస్తున్నారు. వీటితో పాటు ప్రధానమైన రవాణా శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు. ఆయనను రవాణాశాఖకు మాత్రమే పరిమితం చేసి నాగబాబును క్రీడలు, యువజన సర్వీసుల శాఖను అప్పగిస్తే ఇటు పార్టీకి కూడా ఉపయోగం ఉంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటి వరకూ అయితే ఇదేశాఖ కేటాయిస్తారన్న ప్రచారం అసెంబ్లీలో లాబీయింగ్ జరుగుతుంది.

## చోరీ సొత్తు స్వాధీనం

**జయభేరి, నర్సాపురం:**

నర్సాపురం స్టీమర్ రోడ్డు మూడవ వార్డులో ఎర్రాప్రగడ వెంకట రత్నం తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం జరిగింది ఈ దొంగతనంలో ఐదు కేజీల వెండి దోచుకున్న దొంగలు నరసాపురం టౌన్ స్టేషన్లో కేసు పెట్టిన ఎర్రాప్రగడ వెంకటరత్నం.పోలీసులు చాకచక్యంగా సిసి కెమెరాలు తో దొంగ ను కనిపెట్టి వల ఫన్నీ పట్టుకున్నారు.పశ్చిమగోదావరి జిల్లా Sp ఆదాం నయీమ్ అజ్మీ ఆదేశాలతో అదనపు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భీమారావు ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డాక్టర్ జి. శ్రీ వేద పర్యవేక్షణలో స్టేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి మరియు సబ్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. జయలక్ష్మి ఎస్.ఐ. ముత్యాలరావు క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ కే వేణుగోపాలరావు క్రైమ్ పార్టీ పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్ చక్రవర్తి. ఎం సుబ్రహ్మణ్యం.బి రాజేష్. వై మణికంఠ కలసి ముద్దాయిని దొంగలించిన సొత్తును స్వాధీన పరుచుకుని ముద్దాయిని అరెస్టు చేశారు. మిగిలిన ముద్దాయిలు త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి డాక్టర్ జి. శ్రీ వేద అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి డాక్టర్ జి.శ్రీ వేద మాట్లాడుతూ పట్టణంలో పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.ఎవరైనా బంధువుల ఇంటికి వెళితే ఆ విషయాన్ని పోలీస్ స్టేషన్లో చెప్తే పోలీస్ ప్రహర ఏర్పాటు చేస్తామని డిఎస్పి డాక్టర్ జి. శ్రీ వేద అన్నారు.

## బాబుపై కేడర్ గుర్రు.. లోకేశ్ తో షేర్



**జయభేరి, విజయవాడ, మార్చి 14:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

# యు.కె. పార్లమెంట్‌లో మెగా సన్మానం..

అగ్ర హీరో చిరంజీవి కీర్తి కిరీటంలోకి మరో కలికితురాయి చేరింది. యు.కె.పార్లమెంట్‌లో గౌరవ పురస్కారాన్ని ఆయన అందుకోనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికీ, సమాజానికీ సేవలందించినందుకుగాను ఈ పురస్కారం చిరంజీవిని వరించింది. యు.కె.కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా ఈనెల 19న యు.కె. పార్లమెంట్‌లో చిరంజీవిని సన్మానిస్తారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే వేదికపై యూకేలో పేరెన్నికగన్న బ్రిడ్జ్ ఇండియా సంస్థ చిరంజీవికి జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అందిస్తున్న తొలి లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు ఇదని సంస్థ ప్రతినిధులు తెలిపారు.





# తప్పు చేశాం..

టాలీవుడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి పేరు తెచ్చుకుంది సురేఖా వాణి. కొత్త హీరోయిన్స్ కన్నా ఎక్కువ పాపులారిటీనే అందిపుచ్చుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఒకప్పుడు చాలా పద్ధతిగా కనిపించిన సురేఖా వాణి ఇప్పుడు రూట్ మార్చింది. తన కూతురు సుప్రితతో కలిసి ఘాటు అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. అసలు ఈ తల్లి కూతుళ్లు ఇద్దరు ఇలా గ్లామర్ షో చేయడంలో పోటీ పడడమేంటని అందరు ఆశ్చర్యపోతుంటారు. ఇప్పుడు సురేఖా వాణి తన కూతురు సుప్రితని హీరోయిన్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతుంది.
అయితే సురేఖా వాణితో పాటు సుప్రిత తాజాగా ఓ వీడియోని షేర్ చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపై పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్న క్రమంలో వారు తప్పైంది, క్షమించమంటూ వీడియోలు విడుదల చేశారు.



# సనా తెలుగులో ఏ సినిమాలు చేసిందంటే..?

సనా మక్బూల్ తెలుగులో దిక్కులు చూడకు రామయ్య చిత్రంలో నటించింది. 2014లో వచ్చిన ఈ సినిమాలో సంహిత పాత్రలో కనిపించింది. ఆ తర్వాత 2017లో మా ఓ చందమామ చిత్రంలో బుజ్జమ్మగా పాత్రలో మెరిసింది. తమిళంలోనూ పలు చిత్రాలు చేసింది. ప్రస్తుతం చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. తమిళంలో ఒకటి, హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. హిందీ బిగ్‌బాస్ ఓటీటీ మూడో సీజన్ విజేతగానూ నిలిచింది. ప్రస్తుతం మ్యూజిక్ ఆల్బమ్స్‌తో ఆకట్టుకుంటున్నది. సనా ఆటో ఇమ్యూన్ వ్యాధిన బారినపడిందన్న వార్త వైరల్‌గా మారింది. వ్యాధి కారణంగా స్టెరాయిడ్స్, పలు మెడిసిన్స్ తీసుకున్నానని.. జీవనశైలిలో మార్పుల కారణంగా వ్యాధి వచ్చిందని భావిస్తున్నానని పేర్కొంది. తన ఆరోగ్యం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని.. వ్యాధి నయం అవుతుందా? లేదా? అన్నది తెలియదని వాపోయింది. గతంలో టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత సైతం మయోసైటిస్ బారినపడ్డ విషయం తెలిసిందే. ఆమె కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షించారు.



# 60 ఏళ్ల వయస్సులో ఆమెతో అమీర్ ఖాన్ డేటింగ్

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ నేటితో 60వ పడిలోకి అడుగు పెట్టారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అమీర్‌కి పలువురు ప్రముఖులు, అభిమానుల నుండి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి కూడా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అయితే అమీర్ ఖాన్ తన బర్త్ డే ముందు రోజు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి గౌరీ స్ప్రాట్ అనే తన ఫ్రెండ్ తో సుమారు ఏడాదిన్నరగా డేటింగ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. అంతేనా ఆమెతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పరిచయం చేశారు. దీంతో ఈ గౌరీ స్ప్రాట్ ఎవరా అని, ఆమెకి ఇంతకముందు పెళ్లైందా అని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు అభిమానులు.
కాగా, 2021లో ఆమిర్ ఖాన్ తన రెండో భార్య కిరణ్ రావ్‌తో వివాహ బంధానికి స్వస్తి పలికారు.ఇక అప్పటి నుండి అమీర్ ..గౌరీతో డేటింగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈమె ఇప్పుడు అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ లో పనిచేస్తోంది. గౌరీ తల్లి రీటా స్ప్రాట్ ఒక ప్రముఖ స్టైలిస్ట్ కాగా, తల్లి తమిళియన్. ఇక ఆమె తండ్రి ఐరిష్. బ్లూ మౌంటెన్ స్కూల్‌లో చదివిన గౌరీ.. ఫ్యాషన్ కోర్సు పూర్తి చేసింది. లండన్ యూనివర్సిటీలో ఎఫ్‌డీఏ స్టైలింగ్ అండ్ ఫొటోగ్రఫీలో ట్రైనింగ్ తీసుకున్న గౌరీకి గతంలో పెళ్లైనట్టు సమాచారం. గత కొంతకాలంగా గౌరీ ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థలో సహాయకురాలిగా పని చేస్తుండగా, ఈ ఇద్దరి మధ్య 25 ఏళ్ల స్నేహం ఉంది. సుమారు 18 నెలల నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారు.
గౌరీ తన భర్తతో కొన్నేళ్ల కిందట విడిపోయింది. వీరికి ఆరేళ్ళ కుమారుడు కూడా ఉన్నాడు. ఆమె ఇప్పుడు తన కొడుకుతో కలిసి జీవిస్తోంది. అయితే ప్రేయసిని కలిసేందుకు తాను ఎక్కువగా బెంగళూరుకి వెళుతుంటానని చెప్పాడు అమీర్. అక్కడ మీడియా అటెన్షన్ కాస్త తక్కువగా ఉన్న నేపథ్యంలో మా రిలేషన్ గురించి ఎవరికి తెలియదు. గౌరీ హిందీ సినిమాలు ఎక్కువగా చూడదని, తను నటించిన 'లగాన్', 'దంగల్', 'దిల్ చాహ్తా హై' మాత్రమే చూసిందని తెలిపాడు. తాను పాడే పాటలంటే గౌరీకి చాలా ఇష్టమని, అందుకే వీలుచిక్కినప్పుడల్లా తన కోసం సాంగ్స్ పాడుతుంటానని అమీర్ తెలియజేశాడు. ఇక ఆమెకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రైవేట్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశాడు ఈ మిస్టర్ పర్‌ఫెక్ట్. కాగా, అమీర్ ఖాన్‌కు గతంలో రెండు పెళ్లిళ్లు అయిన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను పెళ్లాడిన అమీర్.. 2002లో ఆమెకు విడాకులిచ్చారు. 2005లో కిరణ్ రావును వివాహం చేసుకున్నాడు. 2021లో ఆమెకి బ్రేకప్ చెప్పాడు. ఇక తన మాజీ భార్యలిద్దరితోనూ అమీర్ స్నేహబంధాన్ని కొనసాగించడం కొసమెరుపు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com